
సూర్య
www.suryaa.com
ప్రజ్ఞ
suryaapragnamagazine@gmail.com
బుధవారం 2 ఏప్రిల్ 2025
పేజీలు 8

పాలిటీ










# మా అబ్బాయి కలెక్టర్ మా అమ్మాయి డాక్టర్... మరి మీ పిల్లలు..?

## DSC, TET SPECIAL




జాగ్రఫీ



తెలుగు

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి




బయాలజి



# మా అబ్బాయి కలెక్టర్ మా అమ్మాయి డాక్టర్... మరి మీ పిల్లలు..?



**బిడ్డల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పడే కష్టం అంతా ఇంతా కాదు. వారు ఏది అడిగితే అది ఇస్తారు. ఇలాంటి దశలో తాము పడిన కష్టానికి కూడబెట్టిన ధనానికి కొనసాగింపుగా బిడ్డలుంటే పరవాలేదు. కాని వారు అనుకున్నట్లుగా వారి బిడ్డలు అలాంటి అంచనాలను అందుకోలేక పోతే పరిణామాలు వేరుగా ఉంటాయి...**

వయసు నలభై ఐదు లేదా యాభై ఏళ్ళు వచ్చేసరికి కడుపున పుట్టిన వాళ్ళు డిగ్రీలు పూర్తి చేసుకొనే దశలో ఉంటారు. తినో, తినకో కాలంతో పాటు పరుగెత్తి కూడబెట్టిన ఆస్తులకు కాపలాగా ఉంటూ, బిడ్డలను ఒక లెవల్‌లో చూడాలని తల్లిదండ్రులు ఆతృత పడుతుంటారు. ఈ ఆతృతలో తమ ఆరోగ్యాల గురించి అస్సలు పట్టించుకోరు. బిపి, షుగర్‌ను చేదోడు వాదోడుగా తీసుకొని ఖాదర్‌వలి డైట్ అంటూ చిక్కి శల్యమయిపోతారు. ఇలాంటి దశలో తాము పడిన కష్టానికి కూడబెట్టిన ధనానికి కొనసాగింపుగా బిడ్డలుంటే పరవాలేదు. కాని తాము అనుకున్నట్లుగా తమ బిడ్డలు అలాంటి అంచనాలను అందుకోలేకపోతే వచ్చే కసి, మానసిక రోగులుగా మార్చేస్తుంది. మావాడు కలెక్టర్ అవుతాడని సివిల్స్ చదివించాను, నా బిడ్డ డాక్టర్ అవ్వాలని కలలు కన్నాను కానీ కలలు కల్లలయ్యాయి.. అంటూ రోదిస్తూ, పక్కవారి బిడ్డలతో పోల్చుకుంటూ అంతరంగంలో దిగులుపడి, దిగులుతో కొన్నాళ్ళకు రాజీపడిక, ఆనక అనంత లోకాలకు వెళ్ళిపోతారు.

బిడ్డల కోసం తల్లిదండ్రులు పడే కష్టాలు అంతా ఇంతా కాదు. ఏది అడిగితే అది ఇస్తారు. ఒక రవ్వ ఎక్కువే ఇస్తారు. తమ రూపాలను తమ బిడ్డల్లో చూసుకొని మురిసిపోతారు. పదిమందిలో కలిసినపుడు నా బిడ్డ ఇది, ఇంత గొప్ప, మరి మీ బిడ్డ పురోగతి ఏమిటి? అని ఆశ్చర్యంగా ఎదుటివారు అడిగినపుడు నా బిడ్డ కూడా మీ బిడ్డలానే, అంటూ అబద్ధం చెప్పవలసిన పరిస్థితి కొందరిది. ఐతే ఏ పేరుగల బిడ్డలు ఎవరి కడుపున పుట్టాలన్నది బ్రహ్మ లిఖితం. పుట్టగానే వీరు కలెక్టర్లవుతారు, ఇంజనీర్ అవుతారు అనేది ముఖంపై ముద్ర రూపంలో రాసి ఉండదు. వారిని కాలగతిలో మలచుకోవాలి.

ఈ మలుపు దగ్గరే చాలామంది తల్లిదండ్రులు విఫలమవుతుంటారు. తండ్రి గొప్ప గవర్నమెంట్ హోదాలో ఉండొచ్చు. కానీ బిడ్డలు మాత్రం దేనికీ పనికిరాకుండా పోతారు. మీరు ప్రిన్సిపల్ కదా! మీ పిల్లలు సివిల్స్ లెవల్‌లో ఉండి ఉంటారు' అని ఎదుటివారు అంటున్నపుడు అలాంటి ఒక స్థితిలో ఏమి చెప్పాలో తెలియక రాని నవ్వుని పులుముకొని ఆనక రాత్రంతా ఆలోచించి తలనొప్పి తెచ్చుకొనే తల్లిదండ్రులు కొంతమంది.

ఫలానా వారి పిల్లలు సాఫ్ట్‌వేర్‌లో టాప్ పొజిషన్‌లో ఉన్నారట. పర్ ఏనమ్ కోటిన్నరట.. అన్న మాట మన చెవుల్లో పడగానే మనసు మన పిల్లల వద్దకు వెళ్ళిపోతుంది. ఏంటి? నేను ఎంతో ఖర్చుపెట్టి చదివించాను. కోర్సులు నేర్పించాను. కాని నా బిడ్డలేంటి ఈ చిన్నచిన్న ఉద్యోగాలేంటి? అన్న బాధ ముల్లులా గుచ్చుకుంటుంది. కరక్టే, కానీ మీరు ఖర్చు పెట్టింది పెట్టుబడి అనుకుంటే ఎలా? ఎకనామిక్స్‌లో ఒక సూత్రం ఉంటుంది. పెట్టుబడికి లాభం రావాలి. అయితే మనం పెట్టుబడి పెట్టింది సంస్థ కాదుగా. మన బిడ్డ చదువుకి. ఏనంకి కోటిన్నర సంపాదన అనే కాన్సెప్ట్ ఆలోచిస్తున్నాము గాని, నా బిడ్డ మంచోడు, నాకు రోజూ ఫోన్ చేసి యోగక్షేమాలు అడుగుతాడు. ప్రతి పండగకి ఇంటికి వస్తాడు, హెల్త్‌బాగాలేకపోతే ఆసుపత్రికి తీసుకెళ్ళే వరకు నిద్ర పోడు అని ఆలోచించం.



ఈ మధ్యన ఎవరైనా చాలా రోజులకి సొంతూరు వెళితే, ఏంటి బాగా సంపాదించావట! అని అడుగుతున్నారు తప్ప నీవు ఎలా ఉన్నావు? నీ హెల్త్ ఎలా ఉంది? నువ్వు బాగానే ఉన్నావుగా, పిల్లలు, భార్య బాగానే ఉన్నారుగా? అని అడగరు. ఎందుకంటే, కళ్ళనిండా కాసులు కనపడాలన్న ఆతృత వారిని ఇలా అడిగిస్తుంది. మొన్న నాకు తెలిసిన ఒక టీచర్ కుమార్తె చెప్పకుండా ప్రేమ పెళ్ళి చేసుకొని వెళ్ళిపోయింది. టీచర్ కాబట్టి పదిమందికి పాఠం చెప్పే వాడిని కాబట్టి, పదిమందితో చెప్పించుకోలేను కాబట్టి అంటూ ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. పాపం వారి ఫ్యామిలీ మిగిలిన పిల్లలు దిక్కులు పిక్కటిల్లేలా ఏడిచారు.

పిల్లలు ఒక వయసుకి వచ్చేసరికి ఈ స్థితి తల్లిదండ్రులకి పెద్ద టాస్క్ అవుతుంది. వారి జీవితాలు సెటిల్ చేయాలన్నది పెద్ద పరీక్ష. తల్లిదండ్రులు గీసిన ప్లాన్ ప్రకారం పిల్లలు వస్తే పరవాలేదు. అటూ ఇటూ అయిందా!? ఇక ఫ్యామిలీలో రోజూ యుద్ధమే. దీని ఫలితం విజయం కాదు, వీరస్వర్గమవుతుంది.

బిడ్డలను కన్నాం గాని జాతకాలను కాదనేది మనందరికీ తెలుసు. నాకు తెలిసి పదో తరగతి లేదా ఇంటర్ వరకు కనక బిడ్డలకు జాగర్తగా మంచి స్టాండర్డ్ బేస్‌తో చదువులో కనక చేయగలిగితే ఆనక వాళ్ళ అభివృద్ధి ఆకాశమంత ఉంటుంది. ఇది నిజం. సరిగ్గా ఇదే సమయంలో మనం ఆర్థికంగా సెటిల్ అయి ఉంటే పరవాలేదు. లేదా మన బతుకు మనం వెదుక్కుంటున్నపుడు బిడ్డలపై ఎక్కడ దృష్టి పెడతాము? పెట్టలేము. ఒకవేళ సెటిల్ అయి ఉండి కూడా పిల్లలపై దృష్టి పెట్టని తల్లిదండ్రులెందరో? కారణం వాళ్ళు సంపాదన అనే మాయలో పడి సంపాదించి, సంపాదించి బిడ్డలను సన్నాసులుగా మార్చేస్తారు.

**తల్లిదండ్రులు బిడ్డల కొరకు ఆస్తులు సంపాదించాల్సిందే. కానీ 'పళ్ళ'రసం తాగుతూ కడుపు కాల్చుకోవాల్సిన అవసరం లేదు. మీరు ఆస్తులు సంపాదిస్తే వారేం చేస్తారు?** కూర్చొని తింటారా? సోమరులవుతారా? ఈ రెండూ కూడా ఖచ్చితంగా జరుగుతాయి. బిడ్డలను కూడా కొంచెం కష్టపెట్టండి. కష్టపడనివ్వండి, నేర్చుకోనివ్వండి. బాధ్యత అనేది బిడ్డలకి మనం నేర్పితే రాదు, కాలం నేర్పుతుంది. రకరకాల మనుషులు నేర్పుతారు. తల్లిదండ్రులుగా మనం ఒక అంచనా మాత్రమే వేయగలం.

కొన్ని కుటుంబాల్లో చూడండి.. తండ్రి తాగుబోతు అయి ఉంటాడు. సన్నాసి అయిఉంటాడు. కానీ వారి బిడ్డలు మంచి మంచి హై జాబ్స్‌లో ఉంటారు. మరి ఇక్కడేం జరిగింది? అంటే తల్లి తన బిడ్డలను భర్త నుండి కాపాడుకొని ఆ ఛాయ పడకుండా జాగర్తపడి జాగర్తగా పెంచి ప్రయోజకులను చేసింది. బిడ్డల కొరకు తల్లిదండ్రులు ఇరువురూ కష్టపడవలసినదే. నేను జాబ్ చేస్తున్నా, నీవు ఇంటివద్దనే ఉంటున్నావుగా, చూసుకోనక్కరలేదా అని గదమాయించాల్సిన అవసరం లేదు.

పిల్లల కొరకు ఒకవేళ మనం ఎంతో కష్టపడి త్యాగాలు చేసినప్పటికినీ వాళ్ళు ప్రయోజకులు కాలేదనుకోండి, కర్మ సిద్ధాంతాన్ని నమ్ముకోవటమే. అంతకు మించి బాధపడి కళ్ళనీళ్ళు పెట్టుకుంటే మన రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది మనం తొందరగా టపా కట్టేస్తాం. గత జన్మలో శత్రువులు ఈ జన్మలో బిడ్డలుగా పుడతారని ఎక్కడో చదివాను. అది నిజమో కాదో తెలియదు కానీ మనం మన బిడ్డలపట్ల లేదా మన బిడ్డలు మన పట్ల శత్రుత్వం పెట్టుకుంటే అంతకన్నా నరకం ఇంకోటి ఉండదు. “ఏంటి జాబ్ చేయడం లేదా? ఖాళీగా ఉన్నారా? అని ఒక తండ్రిని అడిగితే, లేదూ.. పిల్లలను పెంచుతున్నాను” అన్నాడట ఆ తండ్రి.

**కనుక మనమే ఒక మెట్టు తగ్గితే మానసిక ప్రశాంతత ఉంటుందేమో చూడండి. నేనంటాను చివరగా, మన బిడ్డలను కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీయర్‌లు అవ్వకపోయినా పరవాలేదు. సమాజానికి హాని చేయకుండా మన కళ్ళ ముందుండి మనలను బాగా చూసుకుంటే చాలు. సమాజానికి చెడు చేయకుండా ఉంటే చాలు.**



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



### ఆఫ్రికా ఖండం

- రెండవ అతిపెద్ద ఖండం.
- $35^\circ$ దక్షిణ అక్షాంశాల నుండి $37^\circ$ల ఉత్తర అక్షాంశాల మధ్య మరియు $24^\circ$ ల పశ్చిమ రేఖాంశం నుండి $58^\circ$ల తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉన్నది.
- భూ విస్తీర్ణంలో 20%ని కలిగి ఉంది.
- మొత్తం దేశాల సంఖ్య 54.
- భారతదేశం కన్నా 9 రెట్లు పెద్దది.
- 19వ శతాబ్దం చివరి వరకు చీకటి ఖండంగా పరిగణించబడేది.
- నాలుగు అర్ధగోళాలలో విస్తరించి ఉన్న ఖండము.
- భూమధ్యరేఖ, కర్కటరేఖ, మకరరేఖ పోవుచున్న ఏకైక ఖండం.
- ప్రపంచంలో అతిపెద్ద ఎడారి - సహారా ఎడారి. (ఆఫ్రికా ఉత్తరభాగంలో ఉంది)
- ఆఫ్రికాలో ఎత్తైన శిఖరం కిలిమంజారో (5,895మీ.) ఇది టాంజానియాలో ఉంది. ఇది విలుప్త అగ్నిపర్వతం.
- రువెంజరో శిఖరం జైర్ దేశంలో ఉంది. దీనినే మౌంటైన్స్ ఆఫ్ ది మూన్ అని పిలుస్తారు.
- నేషన్ ఆఫ్ దౌజాన్డ్ హిల్స్‌గా పిలువబడేది - రువాండా.
- లవంగాల ద్వీపము - జాంజిబార్ (టాంజానియాలో ఉంది).
- విస్తీర్ణపరంగా ఆఫ్రికాలో అతిపెద్ద దేశం సూడాన్
- జనాభా పరంగా ఆఫ్రికాలో అతిపెద్ద దేశం - నైజీరియా
- సూయజ్ కాలువ : మధ్యధరా సముద్రాన్ని సూయజ్ భూ సంధి ద్వారా ఎర్ర సముద్రాన్ని మరియు సూయజ్ సింధు శాఖలో కలిపే కాలువ.
- పూర్తి పొడవు - 1172 కి.మీ.
- ఈ కాలువ వెంబడి ఉన్న సరస్సులు : మంజాల, థిమ్సా, గేట్ బిట్టర్ లేక్, లిటిల్ బిట్టర్ లేక్.
- ట్సావా జాతీయ పార్కు గల దేశం - కెన్యా
- ఏడెన్ సింధు శాఖను ఎర్ర సముద్రపు ముఖ ద్వారంగా పిలుస్తారు.
- జిబ్రాల్టర్ జలసంధి - దీనిని మధ్యధరా సముద్రపు తాళపు చెవి అని పిలుస్తారు. (యూరప్‌ను ఆఫ్రికా నుండి వేరు చేస్తుంది).
- కెన్యా శిఖరం (5,200 మీ) - కెన్యాలో ఉంది. ఆఫ్రికాలో రెండవ ఎత్తైన శిఖరం.
- కేమరూన్ శిఖరం - ఆఫ్రికాలో అత్యంత తడి ప్రాంతం మరియు ఆఫ్రికాలో అతి ఎక్కువ వర్షపాతం సంభవించే ప్రాంతం.
- ఘనా దేశ తీరాన్ని గోల్డ్ కోస్ట్ అని పిలుస్తారు.
- బాబ్-ఎల్-మాండేబ్ జలసంధిని గేట్ వే ఆఫ్ టియర్స్ అని పిలుస్తారు.
- ఆఫ్రికాలోని ఒకే క్రియాశీలక అగ్ని పర్వతం కేమరున్ శిఖరం.
- మధ్యధరా శీతోష్ణస్థితి గల ఆఫ్రికా దేశాలు : మొరాకో, ట్యునీషియా, ఆర్జీరియా, దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్,
- ప్రపంచంలో కెల్లా అతిపెద్ద పగులు లోయ : తూర్పు ఆఫ్రికా పగులు లోయ 5,000 కి.మీ.
- దక్షిణాఫ్రికా భూభాగంలో పరివేష్ఠితమైన దేశం : లెస్ థో



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

MARCH 2025

**1. ఇటీవల మరణించిన ప్రఖ్యాత ఒడియా కవి రమాకాంత రత్ కు సంబంధించి సరికాని అంశం?**

A. 1934 లో కటక్ లో జన్మించారు. 1957 లో ఐఏఎస్ అధికారిగా బాధ్యతలు నిర్వహించారు

B. 1992 లో ఒడిశా చీఫ్ సెక్రటరీగా పనిచేశారు

C. ఈయన రాసిన కవిత సంకలనాలు కెటే దినారా (1962), కొథారీ (1967), సందిగ్ధ మృగయ (1971) ఈయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి.

D. 1977 లో సాహిత్య అకాడమీ అవార్డు, 2006 లో పద్మభూషణ అవార్డు అందుకున్నారు

1. A, B మాత్రమే 2. B, C మాత్రమే
3. C, D మాత్రమే 4. ఏదికాదు

**2. క్రింది వాటిలో సరికాని అంశం ఏది?**

A. ఆసియాలోనే అతిపెద్ద హైపర్ లూప్ ప్రాజెక్టు ను మద్రాస్ ఐఐటి అభివృద్ధి చేస్తుంది.

B. దీని యొక్క పొడవు దాదాపు 410 మీటర్లు

C. 2022 లో కేంద్ర రైల్వే శాఖ ఈ ప్రాజెక్టు కోసం మద్రాస్ ఐఐటీకి రూ. 8.34 కోట్లు కేటాయించింది

1. A మాత్రమే 2. B మాత్రమే
3. C మాత్రమే 4. ఏదికాదు

**3. క్రింది వాటిలో సరైన అంశాలను పరిశీలించండి?**

1. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) తమిళనాడులోని మహేంద్రగిరి లో ఉన్న (IPRC) లో LVM-3 రాకెట్ సిరీస్ లో ఆరో ఆపరేషన్ మిషన్ కోసం క్రయోజనిక్ ఇంజిన్ -20 (సి ఈ-20) ఫ్లైట్ అక్సెప్టెన్స్ హై అల్టీ ట్యూడ్ టెస్టును విజయవంతంగా నిర్వహించింది.

2. LVM-3 రాకెట్ సిరీస్ లో LVM 3-M6 రాకెట్ ద్వారా వాణిజపరంగా బ్లూ బర్డ్ అనే ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు.

3. ప్రస్తుతం ఇస్రో కు 11 వ చైర్మన్ గా డాక్టర్ వి. నారాయణన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

4. పైవన్నీ సరైనవి

**4. ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ మహిళల సింగిల్స్ విభాగంలో ప్రపంచ నెంబర్ వన్ ఆన్ సె యంగ్ ఛాంపియన్ గా నిలిచారు. అయితే ఈమె ఏ దేశానికి చెందినవారు?**

1. చైనా 2. జపాన్
3. దక్షిణ కొరియా 4. ఉత్తరకొరియా

**5. క్రింది అంశాలను పరిశీలించండి?**

A. భారత హాకీ జట్టు ప్రపంచకప్ విజేతగా నిలిచి 2025 మార్చి 15 నాటికీ 50 ఏళ్ళు పూర్తిచేసుకుంది

B. 1975 లో భారత జట్టు ప్రపంచకప్ విజేతగా నిలిచింది

C. 1971 ప్రపంచ కప్ లో భారత్ జట్టు కాంస్యం నెగ్గింది

D. 1973 లో భారత జట్టు రజత పతకం సాధించింది

E. 1975 లో అజిత్ పాల్ సింగ్ నేతృత్వంలోని జట్టు స్వర్ణం గెలుపొందింది.

1. A, B, C మాత్రమే 2. B, C, D మాత్రమే
3. A, C, E మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**6. క్రింది వాటిలో సరికాని అంశం?**

1. టాటా గ్రూప్ సంస్థ టాటా కమ్యూనికేషన్స్ చైర్మన్‌గా గణపతి సుబ్రమణియమ్ 2025 మార్చి 14 న నియమితులయ్యారు.

2. 2021 డిసెంబర్ 2 న టాటా కమ్యూనికేషన్స్ బోర్డులో నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా చేరారు

3. భారత ఐటీ పరిశ్రమకు ఈయన 40 ఏళ్ళు గా సేవలందిస్తున్నారు

4. ఏదికాదు

**7. దేశీయంగా చమురు క్షేత్రాల అన్వేషణను ప్రోత్సహించడానికి, చమురు ఉత్పత్తిని అధికం చేసే లక్ష్యంతో రూపొందించిన ఆయిల్ ఫీల్డ్స్ రెగ్యులేషన్ అండ్ డెవలప్మెంట్ ) సవరణ బిల్లు -2024 కు లోక్ సభ ఎప్పుడు ఆమోదించింది?**

1. 2024 డిసెంబర్ 3
2. 2025 మార్చి 12
3. 2024 డిసెంబర్ 12
4. 2025 మార్చి 15

**8. ప్రత్యేక ఒలంపిక్స్ ప్రపంచ శీతాకాల క్రీడల్లో భారత సత్తా చాటింది. ఇటలీలోనే టురిన్ లో ముగిసిన క్రీడల్లో భారత్ 33 పతకాలు గెలుపొందింది. అయితే ఈ పతకాలకు సంబంధించి సరైన జతను గుర్తించండి?**

1. స్వర్ణ పతకాలు-8
2. రజత పతకాలు -18
3. కాంస్య పతకాలు-7
4. పైవన్నీ సరైనవి

**9. క్రింది వాటిని జతపరచండి.**

**ఢిల్లీలో ప్రపంచ దేశాల నిఘాధిపతుల సదస్సు నిర్వహించారు. దీనిలో పాల్గొన్న వివిధ దేశాల నిఘాధిపతులను ఆ దేశాల యొక్క జాబితాలతో జతపరచండి.**

| నిఘాధిపతి | దేశం |
|---|---|
| 1. అజిత్ దోవల్ | A. భారత్ |
| 2. తులసి గబ్బర్డ్ | B. అమెరికా |
| 3. డెనియల్ రోజర్స్ | C. కెనడా |
| 4. జొనాథన్ పొవెల్ | D. UK |



1. A. B, C, D 2. A, C, B, D
3. A, D, C, B 4. C, D, B, A

**10. క్రింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి?**

A. చంద్రుడి పై పరిశోధన కోసం చేపట్టే చంద్రాయఌ-5 మిషన్ కు కేంద్రం ఆమోదం తెలిపింది

B. 25 కిలోల ప్రజ్ఞాన్ రోవర్ ను జాబిల్లిపై దించారు

C. చంద్రాయన్ -5 లో 250 కిలోల రోవర్ ను చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ చేయనున్నారు

D. ఇస్రో జపాన్ తో కలసి చంద్రాయన్ -5 ప్రయోగాన్ని నిర్వహించనుంది

E. చంద్రయాన్ -4 మిషన్ ను 2027 లో ప్రయోగించనున్నారు.

1. A, C, D మాత్రమే 2. A, B, C, D మాత్రమే
3. A, C, B, E మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**11.గేమింగ్, యానిమేషన్ తదితర రంగాలను ప్రోత్సహించేందుకు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఫర్ క్రియేటింగ్ టెక్నాలజీస్ ను కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేయనుంది?**

1. బెంగళూరు 2. ముంబై
3. హైదరాబాద్ 4. చెన్నై

**12. ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై చర్చించ డానికి మూడు రోజులు పాటు నిర్వహించే 10 వ రైసినా డైలాగును ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ఎక్కడ ప్రారంభించారు?**

1. అహ్మదాబాద్ 2. భువనేశ్వర్
3. కేరళ 4. ఢిల్లీ

**13. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు 58 రోజులు ఆమరణ** నిరాహార దీక్ష చేసి అమరులైన పొట్టి శ్రీరాములు స్ఫూర్తికి గుర్తుగా రాజధాని అమరావతిలో ఎన్ని అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు?

1. 58 2. 68
3. 48 4. 78

**14. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కు చెందిన విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం, చండీగఢ్ లోని సెమీ కండక్టర్ లేబరేటరీ (SCL) సంయుక్తంగా 32-బిట్ మైక్రో ప్రాసెసర్ ను అభివృద్ధి చేశాయి. అంతరిక్ష రంగంలో వివిధ అవసరాల కోసం దీనిని వినియోగించనున్నారు. అయితే ఈ సాధనానికి ఏమని పేరు పెట్టారు?**

1. విక్రమ్ 3201 2. ఆదిత్య 369
3. పరాక్రమ్ 3201 4. ప్రజ్ఞాన్ 2301

**15. స్పెస్ ఎక్స్ వ్యవస్థాపకుడు సీఈవో, ఎలన్ మస్క్ ఏ సంవత్సరంలో మార్స్ మిషన్ చేపట్టనున్నట్టు పేర్కొన్నారు?**

1. 2026 2. 2027
3. 2028 4. 2029

**16. 2024 కు గాను హాకీ ఇండియా ఉత్తమ ప్లేయర్ అవార్డులు అందుకున్న వారు?**

1. కెప్టెన్ హర్మాన్ ప్రీత్, గోల్ కిపర్ సవిత పునియా
2. హార్దిక్ సింగ్, దీపిక
3. అమిత్ రోహిత్ దాస్, అభిషేక్
4. పైవారు అందరు

**17. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్(WPL) 2025 సీజన్ విజేతగా నిలిచిన జట్టు?**

1. ముంబై ఇండియన్స్
2. ఢిల్లీ క్యాపిటల్స్
3. బెంగళూరు రాయల్ చాలెంజర్స్
4. సన్ రైజర్స్ హైదరాబాద్

**18.ఏఐ సాంకేతికతతో రూపొందించిన పురమిత్ర యాప్ ను ఇటీవల ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరిం చారు?**

1. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
2. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
3. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య
4. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

**19. ఇస్రో స్పెడెక్స్ మిషన్ ను ఎప్పుడు నిర్వహించింది?**

1. 2024 డిసెంబర్ 30
2. 2024 డిసెంబర్ 25
3. 2024 డిసెంబర్ 14
4. 2024 డిసెంబర్ 22

**20. రాష్ట్రంలోని యువతకు కృత్రిమ మేధా (ఏఐ) లో శిక్షణ ఇప్పించి వారిలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంచేందుకు అంతర్జాతీయ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తో ఏపీ ప్రభుత్వం ఏ రోజున ఒప్పందం చేసుకుంది?**

1. 2025 మార్చ్ 12
2. 2025 మార్చ్ 13
3. 2025 మార్చ్ 14
4. 2025 మార్చ్ 15

**21. కింది వాటిని జతపరచండి**

**సిప్రి తాజా నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా ఆయుధాలు దిగుమతి చేసుకున్న దేశాల జాబితా**

| దేశాలు | స్థానం |
|---|---|
| 1. ఉక్రెయిన్ | A. మొదటి స్థానం |
| 2. భారత్ | B. రెండవ స్థానం |
| 3. ఖతార్ | C. మూడవ స్థానం |
| 4. సౌదీ అరేబియా | D. నాలుగో స్థానం |
| 5. పాకిస్తాన్ | E. ఆరోవ స్థానం |

1.A, B, C, D, E 2. B, A, C, D, E
3. A, C, D, E, B 4. B, C, A, D, E

**22. క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

A. మధ్యప్రదేశ్ లోని చంబల్ ప్రాంతంలోని శివపురి జిల్లాలో ఉన్న మాధవ్ నేషనల్ పార్కును మధ్యప్రదేశ్ లో తొమ్మిదవ టైగర్ రిజర్వుగా, దేశంలో 5 వ టైగర్ రిజర్వుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

B. ఎగువ వింధ్య పర్వతాలలో దాదాపు 355చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది.

C. దీనిని 1958 లో నేషనల్ పార్కుగా ప్రకటించారు

D. ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2022 గణాంకాల ప్రకారం దేశంలో దాదాపు 3,167 పైగా పులులు ఉన్నాయి.

E. 1972 వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని రూపొందించారు.

1. A, B, C మాత్రమే
2. B, C, D మాత్రమే
3. A, B, C, D 4. పైవన్నీ సరైనవి

**23. 2024 కు గాను ఆసియా పసిఫిక్ ప్రాంతంలో బెస్ట్ ఎయిర్పోర్ట్ గా ఏ ఎయిర్పోర్ట్ నిలిచింది?**

1. శంషాబాద్ ఎయిర్పోర్ట్
2. ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్
3. చెన్నై ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్
4. చత్రపతి శివాజీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్

**24. దండి మార్చ్ డేగా ఏ రోజును నిర్వహిస్తారు?**

1. మార్చ్ 12
2. మార్చ్ 20
3. మార్చ్ 14
4. మార్చ్ 10

**25 వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే పుస్తకాన్ని ఎవరు రాశారు?**

1. బౌద్ధ గురువు దలై లామా.
2. పండిట్ రవి శంకర్
3. L. K అద్వానీ
4. నరేంద్ర మోడీ

**26. భారత ప్రధాని నరేంద్ర మోడీకి తమ దేశ అత్యున్నత పురస్కారం ద గ్రాండ్ కామాండర్ ఆఫ్ ద ఆర్డర్ ఆఫ్ ద స్టార్ అండ్ కీ ఆఫ్ ద ఇండియన్ ఓషన్ ను ప్రధానం చేసిన దేశం ఏది?**

1. సౌదీ అరేబియా 2. కువైట్
3. మారిషస్ 4. మాల్దీవులు

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 1)4, | 2)4, | 3)4, | 4)3, | 5 ) 4 , |
| 6)4, | 7)2, | 8)4, | 9)1, | 10)4, |
| 11)2, | 12)3, | 13)1, | 14)1, | 15)1, |
| 16)1, | 17)1, | 18)1, | 19)1, | 20)2, |
| 21)1, | 22)4, | 23)1, | | |
| 24)1, | 25)1, | 26)3 | | |



N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle

# Previovs Paper

# APPSC Group-2 Mains

# జనరల్ స్టడీస్ పేపర్-1

(గత సంచిక తరువాయి.....)

**64. అసఫ్ జాహీ వంశ (నైజాము) చివరి రాజు?**

1. ఉస్మాన్ అలీఖాన్ 2. సికిందర్ జా
3. మహబూబ్ బాషా 4. అఫ్జల్ ఉద్దౌల

**65. వివేకవర్ధిని వార్తాపత్రిక స్థాపకులు ఎవరు?**

1. కె. వెంకటరత్నం 2. వీరేశలింగం పంతులు
3. వెంకటరాయశాస్త్రి 4. డి. రంగాచార్యులు

**66.తెలుగు భాషలో మొదటిగా వచ్చిన నవల పేరు ఏమి?**

1. ఏకవీర 2. చివరకు మిగిలేది
3. మాలపల్లి 4. రాజశేఖర చరితము

**67. వీర తెలంగాణా అనుభవాలు జ్ఞాపకాలు రచయిత ఎవరు?**

1. మల్లు స్వరాజ్యం 2. భీమి రెడ్డి
3. రావి నారాయణ రెడ్డి 4. ధర్మభిక్షం

**68. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైన తేది**

1. 1 అక్టోబరు 1953
2. 1 నవంబరస్తు 1953
3. 1 నవంబరు 1956
4. 26 జవరి 1950

**69. బాలికల కోసం తొలిసారి పాఠశాలలు రాజమండ్రిలో ప్రారంభించిందెవరు?**

1. మాడపాటి హనుమంతరావు
2. గురజాడ అప్పారావు 3. ప్రకాశంపంతులు
4. వీరేశలింగం పంతులు

**70. చీరాల పేరాల ఉద్యమ నాయకుడు ఎవరు?**

1. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య 2. పి.వి. చౌదరి
3. పొట్టి శ్రీరాములు 4.ఆచార్య ఎన్.జి. రంగా

**71. పల్నాడులో పుల్లరి పన్నులు చెల్లించ వద్దనే ఉద్యమం నడిపిందెవరు?**

1. కె.వి. ఎల్. రావు
2. హెచ్.ఎం. రెడ్డి 3. కన్నెగంటి హనుమంతు
4. గురజాడ అప్పారావు

**72. తెలుగు గంగ కాలువ ద్వారా నీరు ఏ రాష్ట్రానికి పంపబడుతుంది?**

1. తెలంగాణా 2. కర్ణాటక
3. ఉత్తరప్రదేశ్ 4. తమిళనాడు

**73. ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు ఎవరు?**

1. కాకాని వెంకటరత్నం
2. హరిసర్వోత్తమరావు 3. కాళేశ్వరరావు
4. భోగరాజు పట్టాభిసీతారామయ్య

**74. పోర్చుగీసు వారు తెలుగు వారికి పరిచయం చేసిన పండు పేరేమి?**

1. అరటి 2. ఆపిల్
3. బత్తాయి 4. టొమాటో

**75. కామన్ విల్ మరియు న్యూ ఇండియా వార్తాపత్రికల స్థాపకులు ఎవరు?**

1. సరోజినీనాయుడు
2. బాల గంగాధర్ తిలక్ 3. అనిబిసెంట్
4. లాలా లజపతిరాయ్

**76. క్రింది వాటిలో ఏ కమిటీ సిఫారసుల మేరకు ప్రాథమిక విధులు రాజ్యాంగానికి జోడించబడ్డాయి?**

1. స్వరణ్‌సింగ్ కమిటి
2. జస్టిస్ వర్మ కమిటి
3. రామ్ నందన్ కమిటి
4. జె.బి. క్రిప్లానీ కమిటీ

**77. లౌకిక (సెక్యులర్) అనే పదాన్ని ఏ సవరణ చట్టం ప్రకారం భారత రాజ్యాంగ ప్రవేశికలో చేర్చారు?**

1. 44వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 42వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 45వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 43వ రాజ్యాంగ సవరణ చట్టం

**78. జాబితా-1ని జాబితా-2తో సరిపోల్చండి.**

| జాబితా-1 (అరువు తీసుకున్న ఫీచర్) | జాబితా-2 (మూలం) |
|---|---|
| ఎ. అత్యవసర నిబంధనలు | 1. యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె) |
| బి. అత్యవసర సమయంలో ప్రాథమిక హక్కుల సస్పెన్షన్ | 2. ఆస్ట్రేలియా |
| సి. ఉమ్మడి జాబితా భావన | 3. భారత ప్రభుత్వ చట్టం, 1935 |
| డి. ఏక పౌరసత్వం | 4. జర్మనీ రాజ్యాంగం |
| | 5. యుఎస్ఏ |

కోడ్‌లు :
1. ఎ-4, బి-1, సి-5, డి-2
2. ఎ-5, బి-3, సి-2, డి-1
3. ఎ-3, బి-4, సి-2, డి-1
4. ఎ-5, బి-3, సి-1, డి-2

**79. 97వ రాజ్యాంగ సవరణ చట్టం, 2011కు సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి సరైనవి?**

ఎ. సహకార సంఘాలకు రాజ్యాంగ హోదా మరియు రక్షణ ఇవ్వబడ్డాయి.
బి. సహకార సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కును ఆర్టికల్ 19 కింద ప్రాథమిక హక్కుగా మార్చారు.
సి. రాజ్యాంగానికి ఎక్స్-బి అనే కొత్త భాగాన్ని జోడించింది.



డి. ఆర్టికల్ 43-బి క్రింద కొత్త నిర్దేశిక సూత్రం జోడించబడింది.
దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
1. ఎ,బి మరియు డి మాత్రమే
2. ఎ,బి మరియు సి మాత్రమే
3. ఎ మరియు బి మాత్రమే 4. పైవన్నీ

**80. భారత రాజ్యాంగం యొక్క ఏ ఆర్టికల్ రాజ్యాంగం యొక్క హృదయం మరియు ఆత్మ గా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ణించారు?**

1. ఆర్టికల్ 14 2. ఆర్టికల్ 32
3. ఆర్టికల్ 26 4. ఆర్టికల్ 25

**81. భారత రాజ్యాంగాన్ని భారత రాజ్యాంగ సభ ఎప్పుడు ఆమోదించింది?**

1. జనవరి 26, 1949
2. జనవరి 26, 1950
3. నవంబర్ 26, 1949
4. నవంబర్ 26, 1950

**82. భారత రాజ్యాంగంలోని ఏ భాగం యూనియన్ ఎగ్జిక్యూటివ్‌తో వ్యవహరిస్తుంది?**

1. పార్ట్ 4 2. పార్ట్ 7
3. పార్ట్ 6 4. పార్ట్ 5

**83. భారత రాజ్యాంగంలో తొలుత (ఒరిజినల్) ఎన్ని షెడ్యూల్‌లు ఉన్నాయి?**

1. 8 2. 7 3. 9 4.10

**84. భారత మానవ హక్కుల కమిషన్ ఎప్పుడు ఏర్పాటు చేయబడింది?**

1. 1992 2. 1994
3. 1993 4. 1990

**85. జాబితా-1ని జాబితా-2తో సరిపోల్చి, దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**

| జాబితా-1 (నేషనల్ కమిషన్) | జాబితా-2 (మొదటి అధ్యక్షుడి పేరు) |
|---|---|
| ఎ. ఎస్టీల జాతీయ కమిషన్ | 1. జస్టిస్ ఆర్.ఎన్. ప్రసాద్ |
| బి. మైనారిటిల జాతీయ కమిషన్ | 2. కున్వర్ సింగ్ |
| సి. ఎస్సీల జాతీయ కమిషన్ | 3. జస్టిస్ మొహమ్మద్ సర్దార్ అలీఖాన్ |
| డి. బీసీల జాతీయ కమిషన్ | 4. సూరజ్ ఖాన్ |

కోడ్‌లు :
1. ఎ-4, బి-3, సి-2, డి-1
2. ఎ-2, బి-3, సి-1, డి-4
3. ఎ-1, బి-3, సి-2, డి-4
4. ఎ-2, బి-3, సి-4, డి-1

**86. క్రింది ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/సరైనవి?**

ఎ. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 248లో శాసనం యొక్క అవశేష అధికారాలు చేర్చబడ్డాయి.
బి. రాష్ట్రం మరియు ఉమ్మడి జాబితాలో లేని ఏదైనా అంశం పై పార్లమెంటుకు ప్రత్యేక అధికారాలు ఉంటాయి.
1. కేవలం ఎ 2. బి మాత్రమే
3. ఎ మరియు బి రెండూ 4. ఏదీకాదు

**87. జాబితా-1ని జాబితా-2తో సరిపోల్చి , దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**

| జాబితా-1 రిట్ (అధిలేఖ) | జాబితా-2 (అర్థం) |
|---|---|
| ఎ. క్వో-వారంటో (అధికారపృచ్ఛ) | 1. ధృవీకరించబడాలి. |
| బి. మాండమస్ (పరమాదేశ) | 2. ఏ అథారిటీ ద్వారా |
| సి. హెబియస్ కార్పస్ (బందీ ప్రత్యక్ష) | 3. మేము ఆదేశిస్తాము. |
| డి. సెర్షియోరరి (ఉత్ప్రేషణ) | 4. దేహాన్ని కలిగి ఉండాలి. |

కోడ్‌లు :
1. ఎ-2,బి-1,సి-4,డి-3
2. ఎ-2,బి-3,సి-4,డి-1
3. ఎ-1,బి-3,సి-2,డి-4
4. ఎ-4,బి-2,సి-3,డి-1

**88. న్యాయపరమైన క్రియాశీలత (జ్యూడిషియల్ యాక్టివిజం) భావన ఎక్కడ ఉద్భవించింది మరియు అభివృద్ధి చేయబడింది?**

1. యుఎస్ఏ 2. భారతదేశం
3. యుకె 4. యుఎస్ఎస్ఆర్

**89. రాష్ట్ర ఎన్నికల సంఘం ఏ ఎన్నికలను నిర్వహిస్తుంది?**

1. స్థానిక సంస్థలు 2. రాష్ట్ర శాసనసభలు
3. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు
4. సహకార బ్యాంకులు

**90. పంచాయత్ రాజ్ పై క్రింది కమిటీలను కాలక్రమానుసారంగా అమర్చి దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాలు ఎంచుకోండి ?**

ఎ. గాడ్గిల్ కమిటి బి. దంత్వాల కమిటి
సి. ఎల్.ఎమ్. సింఘ్వీ కమిటీ
డి. బల్వంత్ రాయ్ మెహతా కమిటి
1. డి,బి,ఎ,సి 2. బి,డి,సి,ఎ
3. డి,ఎ,బి,సి 4. డి,బి,సి,ఎ

**91. 74వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ఎప్పుడు అమలులోకి వచ్చింది?**

1. 24వ ఏప్రిల్, 1993
2. 1వ జూన్, 1992
3. 1వ జూన్, 1993
4. 24వ ఏప్రిల్ 1992

**92. క్రింది ప్రకటనలలో ఏది/ఏవి సరైనది/సరైనవి?**

ఎ. కంటోన్మెంట్స్ చట్టాన్ని 1924లో సెంట్రల్ లెజిస్లేచర్ ఆమోదించింది?
బి. 1688లో మద్రాసులో మొదటి మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయబడింది.
సి. లార్డ్ రిప్పన్ భారతదేశంలో స్థానిక స్వపరిపాలన యొక్క తండ్రిగా పరిగణించబడ్డాడు
1. ఎ మరియు సి మాత్రమే
2. ఎ,బి మరియు సి 3. బి మరియు సి మాత్రమే
4. సి మాత్రమే

**93.ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లకు (ఇవిఎమ్) సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది(వి) నిజం కాదు?**

ఎ. 1999లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గోవా రాష్ట్రం మొత్తంలో తొలిసారిగా ఈవీఎంలను వినియోగించారు.
బి. 1998లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపిక చేసిన నియోజకవర్గాల్లో తొలిసారిగా ఈవీఎంలను ప్రయోగాత్మకంగా ఉపయోగించారు.
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి రెండూ
3. బి మాత్రమే
4. ఎ మరియు బి రెండూ నిజం.

**94. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ఓటు వేయడానికి కనీస వయస్సును 21 ఏళ్ళ నుండి 18 ఏళ్ళకు తగ్గించింది?**

1. 61వ సవరణ చట్టం
2. 73వ సవరణ చట్టం 3. 60వ సవరణ చట్టం
4. 69వ సవరణ చట్టం

**95. జాబితా-1ని జాబితా-2 తో పోల్చి దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాదానాన్ని ఎంచుకోండి.**

| జాబితా-1 (కమిటి) | జాబితా-2 (సంబంధిత ఎన్నికల సంస్కరణ) |
|---|---|
| ఎ. నోహ్రా కమిటి | 1. క్రిమినల్ చట్టానికి సవరణలు |
| బి. ఇంద్రజిత్ గుప్తా కమిటి | 2. ఎన్నికల అనర్హతలు |
| సి. దినేష్‌గోస్వామి కమిటి | 3. ఎన్నికలకు రాష్ట్రనిధులు |
| డి. జె.ఎస్. వర్మ కమిటి | 4. ఎన్నికల సంస్కరణలు |
| | 5. నేరం మరియు రాజకీయాల మధ్య అనుబంధం. |

కోడ్‌లు :
1. ఎ-3,బి-5,సి-1,డి-2
2. ఎ-2,బి-4,సి-1,డి-3
3. ఎ-4,బి-2,సి-5,డి-3
4. ఎ-5,బి-3,సి-4,డి-1

**96. భారత ఎన్నికల కమిషన్‌కు సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది(వి) సరైనది(వి)?**

ఎ. భారత ఎన్నికల సంఘం ముగ్గురు సభ్యుల సంఘం
బి. ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియమిస్తారు.
సి. భారత ఎన్నికల సంఘం ఒక రాజ్యాంగ సంస్థ
1. ఎ మరియు బి 2. ఎ మరియు సి
3. బి మరియు సి 4. ఎ,బి, సి

**97. దిగువ జాబితాలో ఎన్ని రాజ్యాంగ సంస్థలు ఉన్నాయి?**

ఎ. నీతి ఆయోగ్
బి. మైనారిటీల జాతీయ కమిషన్
సి. భాషా మైనారిటీలకు ప్రత్యేక అధికారి
డి. జాతీయ మానవ హక్కుల కమిషన్
1. 4 2. 1 3. 3 4 2

**98. 91వ సవరణ చట్టం 2003 ప్రకారము కేంద్ర మంత్రి మండలిలో ప్రధానమంత్రితో సహా మొత్తం మంత్రుల సంఖ్య లోక్‌సభ మొత్తం బలంలో .......... శాతానికి మించకూడదు.**

1. 10% 2. 12%
3. 20% 4. 15%

**జవాబులు :**

64)1, 65)2, 66)4, 67)3, 68)1, 69)4, 70)1, 71)3, 72)4, 73)4, 74)4, 75)3, 76)1, 77)2, 78)3, 79)1, 80)2, 81)3, 82)4, 83)1, 84)3, 85)4, 86)3, 87)2, 88)1, 89)1, 90)4, 91)3, 92)2, 93)3, 94)1, 95)4, 96)2, 97)2, 98)4

# DSC/TET తెలుగు సాహిత్యం

## సాహిత్య విమర్శ

(గత సంచిక తరువాయి.....)

**కవి, కావ్యం నిర్వచనాలు , కావ్య హేతువులు:**

(SA/TGT యూనిట్ 3 & PGT యూనిట్ 8)

**రస సిద్ధాంతం:**

**భరతుడు ప్రతిపాదించిన రస సిద్ధాంత స్వరూపం:**

- రసం ఆస్వాదింపబడుతుంది. ఆస్వాదింపబడటం అనగా అనుభవింపబడటం.
- ఋగ్వేదంలో రసం అనే పదం సోమరసం, జలం, పాలు, సారం అనే అర్థాల్లో వాడబడింది.
- అధర్వణ వేదంలో 'రుచి' అనే అర్థంలోనూ, ఉపనిషత్తులలో ప్రధానరసం అనే అర్థంలోనూ వాడబడింది.
- అందువల్లనే రసంను "బ్రహ్మానంద సహోదరం" అని అలంకారీకులు పేర్కొన్నారు.
- ఏదైనా ఒక కావ్యంలోని మధురమైన పద్యాలను చదివినప్పుడు గానీ, గొప్ప నాటకాన్ని చూచినప్పుడు గానీ, మధురమైన పాటలను విన్నప్పుడు గానీ మన మనస్సుకు ఒకరకమైన అలౌకిక ఆనందం కలుగుతుంది. ఆ అలౌకిక ఆనందం యొక్క స్వభావ స్వరూపమే రసం.
- కావ్య తత్వములు: భావం, భావన, ఆలోచన, పదగుంఫనం.
- కావ్య తత్వములు పరిపూర్ణంగా ఉండే కావ్యం చదివినప్పుడు ఆ ఆనందాన్ని పొందగల్గుతాము.
- భారతీయ అలంకారికుల్లో మొట్టమొదట రససూత్రాన్ని గురించి చెప్పిన అలంకారీకుడు భరతుడు.
- "విభావానుభావ వ్యభిచారి సంయోగాత్రస నిష్పత్తిః" – భరతుని నాట్యశాస్త్రం.
- అనగా విభావాలు, అనుభవాలు, వ్యభిచారి భావాలు మొదలైన వాని కలయిక వల్ల రసం నిష్పాన్నమౌతుంది అని భావం. కానీ ఈ సూత్రంలో సంయోగ, నిష్పత్తి అనే పదాలను గూర్చి ఎక్కడా వివరించలేదు. అందువల్ల కొందరు అలంకారీకులు ఆ పదాల అర్థాలను వారివారి సిద్ధాంతాలకు అనుగుణంగా మలచుకున్నారు.
- "కండ చక్కెరలు కలువగా జలం పానకమగు విధంగా విభావ, అణుభావ, సంచారీ భావాలచే పరిపుష్టమై, అధికంగా ఆస్వాదయోగ్యమైన స్థాయీభావం రసం" – భట్టుమూర్తి కావ్యాలంకార సంగ్రహం.
- కావ్యానుశాసనం, సాహిత్య దర్పణం, ప్రతాప రుద్రీయం వంటి గ్రంథాలు కూడా రససూత్రాన్ని విపులీకరించాయి.
- విభావ, అనుభావ, సాత్త్విక, వ్యభిచారీ భావాల చేత ఆస్వాద యోగ్యతను పొందింపబడిన స్థాయిభావం రసం.
- సామాజికుల మనస్సుల్లో ఉన్న స్థాయియే రసం. కావ్యం ద్వారా పుట్టిన మనోభావమే స్థాయిభావం.
- విశ్వనాథుడు, హేమచంద్రుడు వంటి వంటి అలంకారీకులు సాత్త్వికభావాన్ని గురించి చెప్పలేదు.
- రస సూత్రంలో ప్రధానంగా నాలుగు భావాలు ఉంటాయి. అవి: (వీటినే రససాధన సామాగ్రి అంటారు)
  1. విభావం
  2. అనుభావం
  3. వ్యభిచారీ/సంచారీ భావం
  4. సాత్త్విక భావం
- **భావం:**

  భావం అనగా చిత్తవృత్తి విశేషం. అది కావ్యార్థాన్ని సహృదయులచేత ఆస్వాదింపజేస్తుంది.
- మొదటి రెండు విభావ అనుభవాలు అనేవి కావ్యంలో ఉంటాయి.
- తరువాతి రెండు భావాలు వ్యభిచారీ సాత్త్విక భావాలు అనేవి పాఠకునిలో ఉంటాయి.

**రససాధన సామాగ్రి:**

- **విభావం:**
- "విశేషేణ భావ్యతే ఇతి విభావః" అనగా విశేషంగా భావింపజేసేది విభావం.
- విభావం అనగా విజ్ఞాపనం. ఈ శబ్దానికి నిమిత్తం, హేతువు అనే పర్యాయ పదములు కూడా ఉన్నాయి.
- వాచికం, ఆంగికం, సాత్త్వికం వంటి భావాలు వీనిచేత ప్రభావితం అవుతాయి.
- సహృదయులైన సామాజికుల మనస్సుల్లో వాసనా రూపంగా బీజప్రాయంగా ఉన్న రతి మొదలైన భావాలు దేనిచేత అంకుర రూపంలో ఆస్వాదమవుతాయో అవే విభావాలు.
- రసోత్పత్తికి కారణమైన విభావాలు:
  1. ఆలంబన విభావం
  2. ఉద్దీపన విభావం

**ఆలంబన విభావం:**

- ఆలంబనం అంటే ఆధారం అని అర్థం. ఇది రససమవాయి కారణం.
- ఏది లోపిస్తే రసోదయం కాదో అది రససమవాయి కారణం.
- నాయికా నాయకులు లేకపోవడం వల్ల రసోదయం కాదు.
- నాయికా నాయకులు లేకపోవడం రససమవాయి కారణం అవుతుంది.
- నలదమయంతులు, సీతారాములు, శకుంతల దుష్యంతులు... ఆలంబన విభావాలు.
- శృంగారరసంలో నాయికానాయకులు ఆలంబన విభావాలు.
- ఈ శృంగార రసం అనేది నాయికా నాయకులను ఆశ్రయించి ఉంటుంది.

**ఉద్దీపన విభావం:**

- "ఉద్దీపన విభవాస్తే రసముద్దీపయన్తియే"
- అనగా రసాన్ని ఉద్దీపింపజేయునది ఉద్దీపన విభావం.
- ఆలంబనం చేత ఉత్పన్నమైన స్థాయిని ఉద్దీపింపజేసేది అని అర్థం.



- గుణాలు, చేష్టలు, అలంకృతులు ఉద్దీపనాలు.
- రత్యాదులు ఆలంబనాలు, నాయికా నాయకుల రూప యవ్వనాలు గుణాలు.
- నాయికా నాయకుల హావభావాలు, చేష్టలు, మలయానిల చంద్రాదులు, తటాకాలు మొదలైనవి అన్నీ శృంగార రసానికి ఉద్దీపన విభావాలు.
- వికాసానికి ఉచితమైన వర్ణనలే స్థాయి.

**అనుభావం:**

- వాక్కు, అంగ, సత్త్వకృతమైన అభినయం దేనితో అనుభావితం అవుతుందో అది అనుభావం అవుతుంది.
- రాత్యాదికమగు స్థాయి భావాల్ని సామాజికులచే అనుభవింపజేసే అనుభవాలు విభావం కారణంగా పుడతాయి.
- ఈ అనుభవాలు 4 విధాలుగా ఉంటాయి. అవి:
  1. మనోభావాలు
  2. వక్భావాలు
  3. కాయజాలు
  4. బుద్ధిజాలు
- సాహిత్యదర్పణంలో అనుభవాలను 18 రకాలుగా పేర్కొన్నారు.
- విభావాలు కారణరూపాలు కాగా అణుభావాలు కార్యరూపాలు.
- హావభావాది చేష్టలు శృంగార కార్యాలు కావడం వల్ల అనుభావాలవుతున్నాయి.

| సంప్రదాయం | ప్రతిపాదించిన లాక్షణికులు | రచించిన గ్రంథములు | వారి కాలం |
|---|---|---|---|
| రస సంప్రదాయం | భరతుడు | నాట్యశాస్త్రం | క్రీ.పూ. 5వ శతాబ్దం |
| అలంకార సంప్రదాయం | భామహుడు | కావ్యాలంకారము | క్రీ.శ. 6వ శతాబ్దం |
| గుణ సంప్రదాయం | దండి | కావ్యదర్శనం | క్రీ.శ. 6వ శతాబ్దం |
| రీతి సంప్రదాయం | వామనుడు | కావ్యాలంకారసూత్ర వృత్తి | క్రీ.శ. 8వ శతాబ్దం |
| ధ్వని సంప్రదాయం | ఆనంద వర్ధనుడు | ధ్వన్యాలోకం | క్రీ.శ. 9వ శతాబ్దం |
| వక్రోక్తి సంప్రదాయం | కుంతకుడు | వక్రోక్తి జీవితమ్ | క్రీ.శ. 10వ శతాబ్దం |
| ఔచిత్య సంప్రదాయం | క్షేమేంద్రుడు | ఔచిత్య విచార చర్చ | క్రీ.శ. 11వ శతాబ్దం |
| అనుమితి సంప్రదాయం | మహిమభట్టు | వ్యక్తివివేకం | క్రీ.శ. 11వ శతాబ్దం |

- విభావం అనుభావం, అనుభావం విభావం అవుతుంది. రెండునూ సంచారులు అవుతాయి.
- సంచారీ భావాలు పరస్పరం అణుభావాలు అవుతాయి.
- అనగా భావం అనేది పరస్పరం పరివర్తనం చెందుతూ ఉంటుంది.

**సాత్త్విక భావాలు:**

- పరగతాలైన సుఖదుఃఖాదులను భావించి తన్మయత్వాన్ని పొందడాన్ని సాత్త్వికము అంటారు.
- సత్త్వసంబంధ భావాలు సాత్త్వికభావాలు. రసస్తమ స్పర్శలేని భావం సాత్త్వికం.
- సాత్త్విక భావాలు 8 విధాలుగా ఉన్నాయి. అవి:
  1) స్తంభం,
  2) ప్రళయం,
  3) అశ్రువు,
  4) స్వేదం,
  5) వైస్వరం,
  6) రోమాంచం,
  7) కంపం,
  8) వైవర్ణ్యం
- వ్యభిచరీ భావాలు/సంచారీ భావాలు:
- విశేషంగా చరించే భావాలు వ్యభిచారీ భావాలు. ఇవి రసోత్పత్తికి సహాయపడతాయి.
- ఎల్లప్పుడూ రసం వెదజల్లే భావాన్ని సంచారీభావం అంటారు.
- వ్యభిచారీ భావాలు మధ్యలో పుట్టి మధ్యలోనే నశించిపోతాయి.
- ఇవి రసాస్వాదం జరిగేవరకూ ఉండవు. కొందరిలో అసలు పుట్టవు.
- భట్టుమూర్తి తన కావ్యాలంకార సంగ్రహంలో వ్యభిచారీ భావాలు 33 రకాలు అని పేర్కొన్నాడు.
- వ్యభిచారీ భావాలు 34 రకాలు అని జగన్నాథ పండిత రాయలు పేర్కొన్నాడు.
- ప్రతీ వ్యభిచారీ భావంలోనూ నాలుగు ధర్మాలు ఉంటాయి. అవి:
  1. భావోదయం
  2. భావశాంతి
  3. భావసంధి
  4. భావశబలత

**స్థాయి భావాలు:**

- పుట్టినప్పటినుండి ప్రతీ ప్రాణిలోనూ వాసనారూపంలో ఉండే భావాలు స్థాయి భావాలు.
- మధ్యలో పుట్టి మధ్యలోనే నశించిపోయేవి వ్యభిచారీ భావాలు.
- స్థాయి భావం ఒక్కొక్కప్పుడు వ్యభిచారీ భావం అవుతుంది.
- సజాతీయాలు, విజాతీయాలు అగు భావాలచే తిరస్కృతంగా రసనిష్పత్తి పర్యంతం సహృదయుల హృదయాల్లో నిలిచిఉండే భావాలు స్థాయి భావాలు.
- ప్రజల్లో రాజులా, శిష్యుల్లో గురువులా అన్నీ భావాలలోనూ స్థాయి భావం గొప్పది.
- భావనాంతర్గత సూత్రము వలె స్థాయి ఉండగా, ఇతర భావాలు మణుల్లా ఉంటాయి.
- నవరసాలకు రతి, హాసం, శోకం, క్రోధం, ఉత్సాహం, భయం, జుగుప్స, విస్మయం, శమం అనేవి స్థాయి భావాలు.



**సుమన్ శేపాన,** (ఎం.ఏ, బి.ఎడ్),
విషయ నిపుణులు
శ్రీకాకుళం జిల్లా.

# APPSC, TSPSC గ్రూప్-1, గ్రూప్-2, JL, DL



# ఇండియన్ పాలిటీ

**భారత రాజ్యాంగం భాగాలు:**

1 వ భాగం -భారతదేశ భౌగోళిక స్వరూపం (1-4 ఆర్టికల్ వరకు)

2 వ భాగం - పౌరసత్వం (5-11 ఆర్టికల్ వరకు)

3 వ భాగం - ప్రాథమిక హక్కులు (12-35 ఆర్టికల్ వరకు)

4 వ భాగం -ఆదేశిక సూత్రాలు (36-51 ఆర్టికల్ వరకు)

4ఏ భాగం - ప్రాథమిక విధులు (51ఏ ఆర్టికల్) 1976 సంవత్సరంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత రాజ్యాంగంలో చేర్చడం జరిగింది.

5 వ భాగం -కేంద్ర ప్రభుత్వం (52-151 ఆర్టికల్ వరకు)

6 వ భాగం -రాష్ట్ర ప్రభుత్వం (152-237 ఆర్టికల్ వరకు)

7 వ భాగం - (స్వదేశీ సంస్థానాలు బి రాష్ట్రాలు ఉండేవి కానీ ఏడవ రాజ్యాంగ సవరణ ద్వారా 1956 సంవత్సరంలో తొలగించడం జరిగింది.)(238 ఆర్టికల్)

8 వ భాగం -కేంద్రపాలిత ప్రాంతాలు (239-242 ఆర్టికల్ వరకు)

9 వ భాగం -పంచాయతీరాజ్ వ్యవస్థ (243 -243 (ఓ) ఆర్టికల్ వరకు) 1992 సంవత్సరంలో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పై అంశాల్ని భారత రాజ్యాంగంలో చేర్చడం జరిగింది.

నోట్:- ముందుగా భారత రాజ్యాంగంలో ఈ భాగంలో డి ప్రాంతాలు ఉండేవి. కానీ ఏడవ రాజ్యాంగ సవరణ ద్వారా 1956 సంవత్సరంలో తొలిగించారు.

9 ఏ భాగం -నగరపాలక వ్యవస్థ (243 పి -243జడ్ జి, ఆర్టికల్స్ వరకు) భారత రాజ్యాంగంలో 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా 1992 సంవత్సరంలో చేర్చడం జరిగింది.

9బి భాగం -సహకార సంఘాలు (243 జడ్ హెచ్ - 243 జడ్ టి, ఆర్టికల్స్ కొరకు) భారత రాజ్యాంగంలో 97వ భారత రాజ్యాంగ సవరణ ద్వారా 2011వ సంవత్సరంలో పై భాగాన్ని చేర్చడం జరిగింది.

10 వ భాగం -5,6వ షెడ్యూల్లో గల గిరిజన ప్రాంతాలు (244 వ ఆర్టికల్)


11 వ భాగం -కేంద్ర రాష్ట్రాల మధ్య శాసన పరిపాలన సంబంధాలు (245-263 వ ఆర్టికల్ వరకు)

12 వ భాగం -కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలు (264 -300ఎ ఆర్టికల్ వరకు)

13 వ భాగం -అంతర్రాష్ట్ర వ్యాపారం (300-307 ఆర్టికల్ వరకు)

14 వ భాగం - పబ్లిక్ సర్వీస్ కమిషన్ ల గురించి (308 -323 వ ఆర్టికల్ వరకు)

14 ఏ భాగం -ట్రిబ్యునల్స్ (323 ఎ- 323 బి , ఆర్టికల్ వరకు) 42వ భారత రాజ్యాంగ సవరణ ద్వారా 1976 సంవత్సరంలో భారత రాజ్యాంగంలో చేర్చడం జరిగింది.




15 వ భాగం -భారత ఎన్నికల వ్యవస్థ (324 -329 ఆర్టికల్ వరకు)

16 వ భాగం -సంక్షేమ యంత్రాంగం/కొన్ని వర్గాల వారికి ప్రత్యేక నిబంధనలు.(330-342 ఆర్టికల్ వరకు)

17 వ భాగం -అధికార భాషలు (343-351వ ఆర్టికల్ వరకు)

18 వ భాగం -అత్యవసర నిబంధనలు (352-360 ఆర్టికల్ వరకు)

19 వ భాగం - ఇతర అంశాలు/నానా విధ అంశాలు (361-367 ఆర్టికల్ వరకు)

20 వ భాగం -రాజ్యాంగ సవరణ విధానం (368 వ ఆర్టికల్)

21 వ భాగం -తాత్కాలిక పరివర్తన క్రమ ప్రత్యేక నిబంధనలు (జమ్ము కాశ్మీర్ ,ఆంధ్ర ప్రదేశ్, నాగాలాండ్ మొదలైన రాష్ట్రాలకు ప్రత్యేక రక్షణలు)(369-392 ఆర్టికల్ వరకు)

22 వ భాగం -రాజ్యాంగాన్ని హిందీలో తర్జుమా (393-395 వ ఆర్టికల్ వరకు)

**రాజ్యాంగ షెడ్యూళ్ళు :-**1950 జనవరి 26న భారత రాజ్యాంగ అమల్లోకి వచ్చినపుడు ఎనిమిది షెడ్యూల్స్ మాత్రమే కలవు. కానీ ప్రస్తుతం భారత రాజ్యాంగంలో 12 షెడ్యూల్స్ పొందపరచడం జరిగింది.

1 వ షెడ్యూల్- భారతదేశం నామం రాష్ట్రాలు వాటి భౌగోళిక సరిహద్దులు, కేంద్రపాలిత ప్రాంతాలు వాటి సరిహద్దులు.

2 వ షెడ్యూల్ -ప్రముఖుల జీతభత్యాలు.

3 వ షెడ్యూల్ -ప్రముఖుల ప్రమాణ స్వీకారాలు.

4 వ షెడ్యూల్ - రాష్ట్రాలకు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు రాజ్యసభలో ప్రాతినిధ్యం.

5 వ షెడ్యూల్ - షెడ్యూల్ ప్రాంతాలు మరియు గిరిజన ప్రాంతాలలో పరిపాలన.

6 వ షెడ్యూల్ - అస్సాం, మేఘాలయ ,త్రిపుర మరియు మిజోరంలో గిరిజన ప్రాంతాల పరిపాలన.

7 వ షెడ్యూల్ - కేంద్ర - రాష్ట్రాల మధ్య అధికార విభజన.

8 వ షెడ్యూల్ - రాజ్యాంగం గుర్తించిన భాషలు.

9 వ షెడ్యూల్ - భూ సంస్కరణలకు సంబంధించిన అంశాలు. (మొదటి భారత రాజ్యాంగ సవరణ ద్వారా 1951 వ సంవత్సరంలో భారత రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్ ను పొందపరచడం జరిగింది.)

10 వ షెడ్యూల్ -పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం. (52వ భారత రాజ్యాంగ సవరణ ద్వారా 1985వ సంవత్సరంలో 10వ షెడ్యూల్ భారత రాజ్యాంగంలో చేర్చడం జరిగింది.)

11 వ షెడ్యూల్ - పంచాయతీరాజ్ సంస్థలు. (73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1992వ సంవత్సరంలో భారత రాజ్యాంగంలో 11వ షెడ్యూల్ ను చర్చడం జరిగింది.)

12 వ షెడ్యూల్ - నగరపాలక సంస్థలు.(74 వ రాజ్యాంగ సవరణ ద్వారా 1992 సంవత్సరంలో 12వ షెడ్యూల్ భారత రాజ్యాంగంలో పొందపరచడం జరిగింది.)

**రాజ్యాంగ పరిషత్ లో పాల్గొన్న మహిళా సభ్యురాళ్ళు :-**

భారత రాజ్యాంగ పరిషత్‌లో పాల్గొన్న మహిళా సభ్యులు 15 మంది.

1. హంస మెహతా- (బరోడా)
2. సుచేత కృపాలాని- (ఉత్తరప్రదేశ్)
3. సరోజినీ నాయుడు- (బీహార్)
4. రాజ్ కుమారి అమృత్ కౌర్- (బేరార్)
5. విజయలక్ష్మి పండిత్ - (ఉత్తర ప్రదేశ్)
6. దుర్గాబాయి దేశ్ముఖ్ - (మద్రాస్)
7. పూర్ణిమ బెనర్జీ - (ఉత్తర ప్రదేశ్)
8. రేణుక రే - (బెంగాల్)
9. లీలారే-( బెంగాల్)
10. కమలా చౌదరి -(ఉత్తరప్రదేశ్)
11. మాలతి చౌదరి -(ఒరిస్సా)
12. అమ్ము స్వామినాథన్ -(మద్రాస్)
13. అన్ని మస్కరీన్ -(ట్రావెన్ కూర్)
14. బేగం అజిత్ రసూల్ -( ఉత్తర ప్రదేశ్)
15. దక్షియాని వేలయుదన్ - (మద్రాస్)



నరేష్ జాటోత్ .
రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
రామన్నపేట

## క్విజ్ "75 సంవత్సరాల భారత రాజ్యాంగం"

**1. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్ ఎవరు?**
ఎ) జవహర్‌లాల్ నెహ్రూ
బి) బి.ఆర్. అంబేద్కర్
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్
డి) మహాత్మా గాంధీ

**2. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఏ తేదీన ఆమోదించింది?**
ఎ) 15 ఆగస్టు 1947 బి) 26 జనవరి 1950
సి) 26 నవంబర్ 1949 డి) 15 ఆగస్టు 1950

**3. భారత రాజ్యాంగ సభలో ప్రారంభంలో ఎంతమంది సభ్యులు ఉన్నారు?**
ఎ) 299 బి) 389
సి) 389 డి) 299

**4. భారత రాజ్యాంగం ఏ తేదీన అమల్లోకి వచ్చింది?**
ఎ) 15 ఆగస్టు 1947
బి) 26 జనవరి 1950
సి) 26 నవంబర్ 1949
డి) 15 ఆగస్టు 1950

**5. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పొడవైన లిఖిత రాజ్యాంగం. ఇందులో అసలు ఎన్ని కథనాలున్నాయి?**
ఎ) 395 బి) 448
సి) 402 డి) 300

**6. 100 సవరణల తర్వాత భారత రాజ్యాంగంలో ఈరోజు ఎన్ని ఆర్టికల్స్ ఉన్నాయి?**
ఎ) 395 బి) 448
సి) 402 డి) 389

**7. భారత రాజ్యాంగంలోని ఏ భాగం ప్రాథమిక హక్కులతో వ్యవహరిస్తుంది?**
ఎ) పార్ట్ II బి) పార్ట్ III
సి) పార్ట్ IV డి) పార్ట్ VI

**8. కింది వాటిలో ఏది భారత రాజ్యాంగం యొక్క లక్షణం కాదు?**
ఎ) సమాఖ్య నిర్మాణం
బి) పార్లమెంటరీ వ్యవస్థ
సి) ఏకీకృత పాలనా వ్యవస్థ
డి) సెక్యులరిజం

**9. "డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ ఆఫ్ స్టేట్ పాలసీ" అనే పదం ఏ దేశ రాజ్యాంగం నుండి తీసుకోబడింది?**
ఎ) USA బి) యు కె
సి) ఐర్లాండ్ డి) ఫ్రాన్స్

**10. భారత రాజ్యాంగం అనేక ఇతర రాజ్యాంగాలచే ప్రభావితమైంది. ఏ దేశ రాజ్యాంగం "ఒకే పౌరసత్వం" ఆలోచనను ప్రేరేపించింది?**
ఎ) USA బి) బ్రిటిష్
సి) కెనడా డి) ఆస్ట్రేలియా

**11. రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడయిన మొదటి మహిళ ఎవరు?**
ఎ) ఇందిరా గాంధీ బి) సరోజినీ నాయుడు
సి) రాజకుమారి అమృత్ కౌర్
డి) మొదటి మహిళ గురించి సమాచారం లేదు

**12. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఎన్ని భాషలు గుర్తించబడ్డాయి?**
ఎ) 22 బి) 18 సి) 14 డి) 30

**13. కింది సవరణలలో ఏది "సమాచార హక్కు"కి సంబంధించినది?**
ఎ) 44వ సవరణ బి) 73వ సవరణ
సి) 86వ సవరణ డి) పైవేవీ కాదు

**14. 'భారత రాజ్యాంగ పితామహుడు' అని ఎవరిని పిలుస్తారు?**
ఎ) జవహర్‌లాల్ నెహ్రూ బి) మహాత్మా గాంధీ
సి) డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్
డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

**15. భారత రాజ్యాంగంలోని "పీఠిక" భారతదేశాన్ని "సావరిన్ సోషలిస్ట్ సెక్యులర్ డెమోక్రటిక్ రిపబ్లిక్"గా ప్రకటించింది. ఈ పదబంధానికి తర్వాత ఏ పదం జోడించబడింది?**
ఎ) సెక్యులర్ బి) సోషలిస్ట్
సి) ప్రజాస్వామ్య డి) రిపబ్లిక్

**సమాధానాలు:**

1.బి) బి.ఆర్. అంబేద్కర్
2. సి) 26 నవంబర్ 1949
3. బి) 389
4. బి) 26 జనవరి 1950
5. ఎ) 395
6. బి) 448
7. బి) పార్ట్ III
8. సి) ఏకీకృత పాలనా వ్యవస్థ
9. సి) ఐర్లాండ్
10.బి) బ్రిటిష్
11.డి) మొదటి మహిళ గురించి పెద్దగా సమాచారం లేదు
12.ఎ) 22
13.డి) పైవేవీ కాదు
14.సి) డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్
15. బి) సోషలిస్ట్



మండా వెంకట అప్పారావు
హైదరాబాద్

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజి




### శ్వాసక్రియ - శక్తి ఉత్పాదక వ్యవస్థ

**1. జీవుల కణశ్వాస క్రియలో గ్లూకోజ్ నుండి ఏర్పడే మొదటి పదార్థం / పదార్థాలు ?**
1. పైరువేట్ అణువులు
2. పైరువేట్ అణువులు + శక్తి
3. కార్బన్ డై ఆక్సైడ్ + శక్తి + నీరు
4. ఇథనాల్ + కార్బన్ డై ఆక్సైడ్ + శక్తి

**2. బ్యాక్టీరియాలలో జరిగే అవాయు శ్వాసక్రియలో ఏర్పడే అంత్య పదార్థాలు?**
1. లాక్టిక్ ఆమ్లం + శక్తి
2. లాక్టిక్ ఆమ్లం + కార్బన్ డై ఆక్సైడ్
3. లాక్టిక్ ఆమ్లం + కార్బన్ డై ఆక్సైడ్ + శక్తి
4. లాక్టిక్ ఆమ్లం + కార్బన్ డై ఆక్సైడ్ + శక్తి + నీరు

**3. మొక్కలలో 'లెంటిసెల్స్' ఉండు చోటు?**
1. కాండం 2. పత్రం, కాండం
3. కాండం, వేరు 4. పత్రం, కాండం, వేరు

**4. ఏ మొక్కలు శ్వాసక్రియ కోసం ప్రత్యేక కణజాలాలను కలిగి ఉంటాయి?**
1. మాంగ్రూవ్ మొక్కలు
2. ఆర్కిడ్ జాతి మొక్కలు
3. ఎడారి మొక్కలు
4. అవిసీనియ మొక్కలు

**5. ఈస్ట్‌లలో జరిగే అవాయు శ్వాసక్రియలో ఏర్పడే అంత్యపదార్థాలు?**
1. ఇథనాల్ + శక్తి
2. ఇథనాల్ + కార్బన్ డై ఆక్సైడ్
3. ఇథనాల్ + కార్బన్ డై ఆక్సైడ్ + శక్తి
4 ఇథనాల్ + కార్బన్ డై ఆక్సైడ్ + శక్తి + నీరు

**6. అవాయు శ్వాసక్రియలో ఏర్పడు అంత్య పదార్థాలు**
ఎ. లాక్టిక్ ఆమ్లం బి. ఇథనాల్
సి. కార్బన్ డై ఆక్సైడ్ డి. శక్తి
ఇ. నీరు ఎఫ్. పైరువేట్
1. బి,సి,డి 2. ఎ,బి,సి,డి
3. ఎ,బి,సి,డి,ఇ 4. ఎ,బి,సి,డి,ఇ,ఎఫ్


**7. ఊపిరితిత్తుల ద్వారా శ్వాసక్రియ జరిగే భౌమ్య జీవులు?**
1. పక్షులు, క్షీరదాలు మాత్రమే
2. సరీసృపాలు, క్షీరదాలు మాత్రమే
3. పక్షులు, క్షీరదాలు, సరీసృపాలు
4. ఉభయచరాలు, పక్షులు, క్షీరదాలు

**8. మొక్కలలో జరిగే శ్వాసక్రియలో ఏర్పడే అంత్యపదార్థాలు?**
1. కార్బన్ డై ఆక్సైడ్ + శక్తి
2. కార్బన్ డై ఆక్సైడ్ + శక్తి + నీరు
3. ఆక్సిజన్ + శక్తి
4. ఆక్సిజన్ + శక్తి + నీరు

**9. శ్వాసక్రియలో ....**
1. ఉష్ణశక్తి రసాయనిక శక్తిగా మారును
2. రసాయనిక శక్తి గతిశక్తిగా మారును
3. రసాయనికశక్తి స్థితిశక్తిగా మారును
4. ఉష్ణశక్తి గతిశక్తిగా మారును.

**10. శ్వాసక్రియ కోసం మాంగ్రూవ్ మొక్కలలో ఏర్పడిన అనుకూలనాన్ని గుర్తించుము?**
1. ఎక్కువ సంఖ్యలో మూలకేశాలు కలిగి ఉండడం
2. ఎక్కువ సంఖ్యలో పత్రరంధ్రాలు కలిగి ఉండడం
3. వేర్లు ఎక్కువ సంఖ్యలో రంధ్రాలు కలిగి ఉండడం
4. కాండం ఎక్కువ సంఖ్యలో రంధ్రాలు కలిగి ఉండడం.

**11. మట్టి అణువులు మధ్య గల ఆక్సిజన్‌ను పీల్చడానికి ఉపయోగపడే మొక్కలలోని భాగాలు?**
1. లెంటిసెల్స్ 2. వాయువుగల వేర్లు
3. భూగర్భ వేర్లు 4. మూలకేశాలు




**12. సరైన వాటితో జతపరుచుము**
1. నియమ ఎ. వ్యక్తిగత క్రమశిక్షణ పాటించడం
2. యమ బి. ఇంద్రియాలను అదుపులో ఉంచుకోవడం
3. ప్రత్యాహార సి. దృఢమైన శరీరాకృతి పొందడం
4. ఆసన డి. సామాజిక క్రమశిక్షణ పాటించడం
1. ఎ,బి,సి,డి 2. డి,ఎ,బి,సి
3. ఎ,డి,బి,సి 4. డి,ఎ,సి,బి

**13. సాధారణ మానవుడు నిమిషానికి జరిపే శ్వాసల సంఖ్య?**
1. 15-18 2. 15-20
3. 20-22 4. 18-22

**14. నిజకేంద్రక జీవులలో శ్వాసక్రియ జరిగే చోటు?**
1. కణద్రవ్యం 2. మైటోకాండ్రియ
3. కణద్రవ్యం, మైటోకాండ్రియ
4. కణత్వచం, మైటోకాండ్రియ

**15. ప్రాణాయామంలో చేయాల్సిన క్రియల సరైన వరుసక్రమాన్ని గుర్తించుము.**
1. కుంభకం, పూరకం, రేచకం
2. రేచకం, పూరకం, కుంభకం
3. పూరకం, రేచకం, కుంభకం
4. పూరకం, కుంభకం, రేచకం

**16. మానవుడు నిశ్వాస ద్వారా గాలి మొత్తాన్ని బయటకు పంపిన తరువాత తిరిగి ఎంత గాలిని ఊపిరితిత్తులలో నింపవచ్చు?**
1. 5800 ఎమ్ఎల్ 2. 4800 ఎమ్ఎల్
3. 5600 ఎమ్ఎల్ 4. 4600 ఎమ్ఎల్

**17. $Hb+O_2+HbO - Hb+O_2$ అను ప్రక్రియలు జరిగే చోటు?**
1. ఊపిరితిత్తులు, ఊపిరితిత్తులు
2. కణజాలాలు, కణజాలాలు
3. కణజాలాలు, ఊపిరితత్తులు
4. ఊపిరితిత్తులు, కణజాలాలు

**18. 100 మీ. పరుగుపందెంలో క్రీడాకారుడు చేయునది?**
1. పందెంలో గాలి పీల్చరు.
2. నిరంతరం శ్వాసిస్తూ ఉంటారు.
3. తక్కువసార్లు శ్వాసిస్తూ ఉంటారు.
4. ఊపిరితిత్తుల నిండా గాలి నింపుకొని పరుగెత్తుతారు.

**19. సముద్రమట్టంతో పోల్చితే సముద్ర మట్టానికి 13 కి.మీ. పైన ఆక్సిజన్ ఎంత ఉంటుంది?**
1. 3వ వంతు 2. 4వ వంతు
3. 5వ వంతు 4. 8వ వంతు

**20. వేటిలో జరిగే శ్వాసక్రియను కిణ్వన ప్రక్రియ (పులియబెట్టుట) అందురు?**
1. బాక్టీరియా 2. ఈస్ట్
3. ఈస్ట్, బాక్టీరియా
4. ఈస్ట్, బాక్టీరియా, కండర కణాలు

**21. ఉరః కుహరం నుండి ఊపిరితిత్తులలోనికి ప్రవేశించే శ్వాసవ్యవస్థ భాగం?**
1. వాయునాళం 2. శ్వాసనాళం
3. శ్వాసనాళిక 4. వాయుగోణులు

**22. మానవుని ఊపిరితిత్తులలోని వాయుకోశ గోణులన్నింటిని విడదీసి పరిస్తే వైశాల్యపరంగా దీనికి సమానం అని చెప్పవచ్చు?**
1. క్రికెట్ కోర్టు 2. షటిల్ కోర్టు
3. ఫుట్‌బాల్ కోర్టు 4. టెన్నిస్ కోర్టు

**23. జాన్ డాపర్ రచించిన పుస్తకం?**
1. మానవ శరీర నిర్మాణ శాస్త్రం
2. మానవ శరీర ధర్మశాస్త్రం
3. మానవ శరీర అంతర్నిర్మాణ శాస్త్రం
4. మానవ శరీరతత్వ శాస్త్రం

**24 శ్వాస, జీర్ణవ్యవస్థలు రెండింటికి సంబంధించిన భాగం?**
1. నాసికా కుహరాలు 2. గ్రసని
3. ఉపజిహ్విక 4. స్వరపేటిక

**25. స్థిరమైన వాయువు, ఖర్చయ్యే వాయువుగా పిలువబడేవి?**
1. కార్బన్ డై ఆక్సైడ్, ఆక్సిజన్
2. ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్
3. కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్
4. ఆక్సిజన్, ఆక్సిజన్

**26. గ్లూకోజ్ ద్రావణానికి దయాజిన్ గ్రీన్, జానస్ బిగ్రీన్ కలిపినపుడు ద్రావణంలో ఆక్సిజన్ లభ్యత తక్కువగా ఉన్నపుడు ఏ మార్పును గమనిస్తారు?**
1. గ్లూకోజ్ ద్రావణం నీలిరంగుగా మారును
2. నీలిరంగు ద్రావణం గులాబి రంగులోకి మారును.
3. గులాబిరంగు ద్రావణం నీలిరంగులోకి మారును.
4. రంగులో మార్పు ఉండదు.

**27. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ. దీనివలనే జీవుల శరీరానికి ఉష్ణం లభిస్తుంది అని పేర్కొన్నది?**
1. జాన్ డాపర్ 2. లెవోయిజర్
3. రాబిన్‌సన్ 4. ప్రీస్ట్లే

**28. ఉపజిహ్విక (ఎపిగ్లాటిస్) యొక్క విధి?**
1. ఆహారమార్గాన్ని నియంత్రించడం
2. వాయు మార్గాన్ని నియంత్రించడం
3. ఆహార, వాయుమార్గాన్ని నియంత్రించడం
4. గాలికి తేమను చేర్చడం.

**29 జీవులు గ్రహించే పదార్థాలలో దహనం చెందటానికి వీలయినవి, నీరు, ఆక్సిజన్ ప్రధానంగా ఉంటాయి అని తెలిపినది?**
1. జాన్ డాపర్ 2. లెవోయిజర్
3. రాబిన్‌సన్ 4. ప్రీస్ట్లే

**30. గాలికి తేమ చేర్చడం, గాలిని వెచ్చ చేయటం వంటి కార్యక్రమాలు చేయు శ్వాసవ్యవస్థ భాగం?**
1. గ్రసని 2. నాసికాకుహరాలు
3. గ్రసని, నాసికాకుహరాలు
4. నాసికాకుహరాలు, ఎపిగ్లాటిస్

**జవాబులు :**
1)2, 2)1, 3)3, 4)2, 5)3, 6)2, 7)3, 8)2, 9)3, 10)4, 11)4, 12)3, 13)3, 14)3, 15)4, 16)4, 17)4, 18)1, 19)3, 20)3, 21)2, 22)4, 23)2, 24)2, 25)1, 26)2, 27)3, 28)3, 29)1, 30)3



D. Sai Sree Reddy
Content Writer

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ, టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సీ, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# అంతర్జాతీయం

**మార్చి 24- మార్చి 30**


- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఎన్నికల ప్రక్రియలో భారీ మార్పులు చేయాలని భావిస్తున్నారు. భారత ఎన్నికల ప్రక్రియ ఆదర్శవంతమైనదని, భారత దేశం తరహాలో మార్పులు చేయాలని భావిస్తున్నారు.
- పసిఫిక్ మహాసముద్రంలోని టొంగా దీవుల్లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్ పై 7.1 తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయి.
- మయన్మార్, థాయ్‌లాండ్‌లలో సంభవించిన రెండు భారీ భూకంపాలు తీవ్ర విధ్వంసాన్ని మిగిల్చాయి భూకంప మృతులు అధికారాకంగా 2వేలకు పైనే ఉండగా, వాస్తవ మరణాల సంఖ్య పది వేల పైనే ఉండొచ్చని అంచనా. మయన్మార్‌కు భారత్ దాదాపు 15 టన్నుల సహాయ సామగ్రిని పంపింది. ఆపరేషన్ బ్రహ్మ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది.
- ఇరాన్ అండర్గ్రౌండ్ మిస్సైల్ సిటీ (భూగర్భ క్షిపణి నగరం) ని ఆవిష్కరించింది
- టెస్లా బాస్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ 'ఎక్స్'ను అమ్మేశానంటూ సంచలన ప్రకటన చేశారు. ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్' (గతంలో ట్విట్టర్)ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేశారు.
- ఆర్‌ఆర్ ఆక్షన్ అనే సంస్థ నిర్వహించిన తాజా వేలం పాటలో ట్విట్టర్ (పిట్ట) లోగో 35 వేల డాలర్లకు అమ్ముడైంది. 2022 అక్టోబర్‌లో ట్విటర్ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన తర్వాత సంస్థ పేరును ట్విటర్ నుంచి 'ఎక్స్'గా మార్చారు. అదేవిధంగా ట్విట్టర్ పిట్ట స్థానంలోకి 'X'ను చేర్చారు.
- బ్రిటిష్ కన్జర్వేటివ్ ఎంపీ బాబ్ బ్లాక్మన్ పార్లమెంటు కామన్స్ సభలో మాట్లాడుతూ, 1919 ఏప్రిల్ 13న పంజాబ్‌లోని జలియన్వాలాబాగ్లో జరిగిన దారుణ నరమేధాన్ని ధ్రువీకరించి, భారత దేశానికి క్షమాపణ చెప్పాలని బ్రిటన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
- భారత్‌లో అణు రియాక్టర్ల నిర్మాణానికి అమెరికా హెూల్టెక్ ఇంటర్నేషనల్ సంస్థకు అనుమతి ఇచ్చింది.
- కృత్రిమ మేధ రాబోయే రోజుల్లో కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలు తట్టుకుని నిలబడతాయని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ చెప్పారు.

# జాతీయం

**మార్చి 24- మార్చి 30**

- ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025ను లోక్‌సభ ఆమోదించింది. భారతదేశం ధర్మసత్రం కాదని, దేశ భద్రతకు ముప్పు తలపెట్టే వారిని భారత్‌లో అడుగుపెట్టనివ్వమని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.
- సెమీ క్రయోజెనిక్ ఇంజిన్ డిజైన్, అభివృద్ధిలో ఇస్రో పురోగతి సాధించింది. 2,000 కిలో న్యూటన్ల బలంతో ఈ ఇంజిన్‌ను రూపొందించగలిగింది.
- భారత సైన్యంలోని ఫ్లూర్-డీ-లిస్ బ్రిగేడ్ విజయవంతంగా ఆత్మాహుతి దాడి చేయగల ఫస్ట్ పర్సన్ వ్యూ (ఎఫ్‌పీవీ) డ్రోన్‌ను పరీక్షించింది. ఇది ట్యాంకుల విధ్వంసకర ఆయుధ సామగ్రిని పైలట్ మార్గదర్శకత్వంలో మోసుకొనిపోగలదు.





# వీక్లీ రౌండప్

- మణిపూర్ రాష్ట్రవ్యాప్తంగా సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని (ఏఎఫ్ఎస్‌పీఏ) మరో ఆరు నెలలపాటు పొడిగించినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
- సొంత టెలికాం టెక్నాలజీ ఉన్న టాప్-5 దేశాల సరసన భారత్ చేరిందని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు.
- పెద్ద ఎత్తున నగదు వ్యవహారానికి సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు.
- పెద్ద సంఖ్యలో చెట్లను నరకడం మనుషులను చంపడం కన్నా ఘోరమని సుప్రీంకోర్టు పేర్కొంది.
- ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, గ్యాబ్లింగ్‌కు సంబంధించిన చట్టాలను రూపొందించడం రాష్ట్రాల బాధ్యతని కేంద్రం లోక్‌సభలో స్పష్టం చేసింది.
- ఒక బాలిక ఛాతిపై చేతులు వేయడం, ఆమె పైజామాను తొలగించే ప్రయత్నం చేయడాన్ని అత్యాచార నేరంగా నిర్ధారించలేమన్న అలహాబాద్ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఆ తీర్పు అమానవీయమని పేర్కొంది.
- పార్లమెంటు సభ్యుల జీతాలు 24 శాతం పెరిగాయి. ఈ పెరుగుదల 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తుంది.
- ఈశాన్య రాష్ట్రాలైన మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో సైనికాధికారులకు కల్పించిన ప్రత్యేక అధికారాలను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.
- ఇస్రో ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ సిస్టమ్‌ను పరీక్షించి 300 మిల్లీన్యూటన్ల సామర్థ్యం, 1000 గంటల జీవితకాలంతో విజయం సాధించింది. ఇది ఉపగ్రహాల బరువు తగ్గించే అవకాశం కల్పిస్తుంది.
- తూర్పు లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వద్ద రక్షణకు శాశ్వత సైనిక స్థావరం ఏర్పాటు చేయాలని భారత ఆర్మీ నిర్ణయించింది.

# విద్య, ఉద్యోగ సమాచారం

**గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలు**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను విడుదల చేసింది. ఈ జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల్లో హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీదీపిక 900 మార్కులకు 550 మార్కులతో మొదటి ర్యాంకు సొంతం చేసుకున్నారు. టాప్ టెన్‌లో ఆరుగురు మహిళలు ఉండగా, నలుగురు పురుష అభ్యర్థులు ఉన్నారు. మొదటి 5 ర్యాంకులు సాధించిన అభ్యర్థుల వివరాలు...

| ర్యాంకు | HTనంబరు | మార్కులు | కేటగిరి |
|---|---|---|---|
| 1. | 240946218 | 550.00 | OC (Female) |
| 2. | 240920349 | 535.50 | BC-A (Male) |
| 3. | 240907150 | 535.50 | OC (Male) |
| 4. | 240911068 | 532.50 | OC (Female) |
| 5. | 240918455 | 532.00 | BC-B (Female) |

**IRCTC అప్రెంటిస్ పోస్టుల భర్తీ**

భారతీయ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (IRCTC) 25 అప్రెంటిస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులను ఎలాంటి ఎగ్జామ్ లేకుండా, కేవలం ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. అభ్యర్థులు IRCTC అధికారిక వెబ్‌సైట్ irctc.com ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ప్రారంభ తేదీ: 25-03-2025, చివరి తేదీ: 07-04-2025.

**SBI క్లర్క్ ప్రిలిమ్స్ పరీక్ష ఫలితాలు**

SBI క్లర్క్ ప్రిలిమ్స్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. వివరాలకు https://sbi.co.in/web/ careers/crpd/2024/clk-pre-phase-1-result చూడండి. ఎస్బీఐ క్లర్క్ మెయిన్స్ ఎగ్జామ్ 2025 ఏప్రిల్ 10వ తేదీన నిర్వహించే అవకాశం ఉంది. ప్రిలిమినరీ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా 1:10 నిష్పత్తిలో తదుపరి దశ మెయిన్ పరీక్షకు ఎంపిక చేస్తారు. ఆన్లైన్‌లో ఆబ్జెక్టివ్ తరహాలో జరిగే మెయిన్ పరీక్ష మొత్తం నాలుగు విభాగాల్లో 190 ప్రశ్నలు, 200 మార్కులకు ఉంటాయి.

- జేఈఈమెయిన్-2 అడ్మిట్‌కార్డులు విడుదలయ్యాయి.
- 2025 నుంచి చార్టెడ్ అకౌంటెట్(సీఏ) పరీక్షలను ఏడాదికి మూడుసార్లు నిర్వహించాలని నిర్ణయించారు.

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING ANALOGY

(continued from last week....)

10. ACEG : IKMO :: QSUW : ?

a. YZCE  b. YACE
c. YACD  d. YBCE

Ans. : (b) YACE.

Explanation : ACEG : IKMO

A +8 ----> I
C +8 ----> K
E +8 ----> M
G +8 ----> O

Each letter adding +8, we will get IKMO

Similarly,

Q +8 ----> Y
S +8 ----> A
U +8 ----> C
W +8 ----> E

Each letter adding +8, we get YACE.

11. BCFG : HILM : : NDRQ : ?

a. TUXW  b. TXUW
c. TXWU  d. TVWX

Ans. : (a) TUXW

Explanation :

BCFG : HILM

B +6 ----> H
C +6 ----> I
F +6 ----> L
G +6 ----> M

Here, by adding +6 to each letter, We get HILM. Similarly

N +6 ----> T
O +6 ----> U
R +6 ----> X
Q +6 ----> W

So, Adding +6 to each letter of NORQ, we will get TUXW.

12. 14:9 :: 26:?

a. 12  b. 13  c. 31  d. 15

Ans. : (d) 15

Explanation :

14=(2x9)-4
26=(2x15)-4

13. Books : Knowledge :: Films : ?

a. HAVOC  b. Entertainment
c. Emanicipation  d. Frustration.

Ans. : (b) Entertainment.

Explanation : Books always gives Knowledge. Similarly, Films gives Entertainment.

14. $123:13^2 :: 235 : ?$

a. $23^2$  b. $35^2$  c. $25^2$  d. $25^3$

Ans : (d) $25^3$

Explanation : As $13^2$ ----> 132

like wise : 235---> $25^3$

The middle digit of the first term becomes power to the next term.

15. 3:12 :: 5:?

a. 30  b. 64  c. 8  d. 28

Ans. : (a) 30

Explanation :

3:12 --> $3^2$+3---->12

Like wise, 5 ---> $5^2$+5--->30.

16. Which of the given numbers is a part of the given set?

Set : 13, 39, 65, 117

a. 139  b. 168  c. 253 d. 156 e. 651

Ans. : (d) 156

17.CARBON : DIAMOND :: CORUNDUM :

a. Garnet  b. Ruby
c. Pukhraj  d. Pearl

Ans. : (b) Ruby

Explanation : As Diamond is made of Carbon, similarly, Ruby is made of Corundum.

18. REASON : SFBTPO :: THINK : ?

a. SGHMJ  b. UIJOL
c. UHNKI  d. UJKPM

Ans. : (b) UIJOL

Explanation :

R (+1)-----> S
E (+1)-----> F
A (+1)-----> B
S (+1)-----> T
O (+1)-----> P
N (+1)-----> O

Similarly,

T (+1)-----> U
H (+1)-----> I
I (+1)-----> J
N (+1)-----> O
K (+1)-----> L

19. 15:20 :: 21:?

a. 20  b. 30
c. 28  d. 16

Ans. : (d) 16

Explanation :

15:20

$15^2$=225----> 2x2x5=20.

Similary :

21=$21^2$=21x21=441---> 4x4x1=16.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College (Autonomous),
Madanapalli